# జన జాతరలా మేరిగ నామినేషన్



మేరిగ మురళీధర్ నామినేషన్‌కు తరలి వచ్చిన జనం



ప్రచార రథంపై అభివాదం చేస్తున్న మేరిగ మురళీధర్

- రెండు సెట్ల నామినేషన్లు దాఖలు

గూడూరురూరల్: గూడూరు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ నామినేషన్ మంగళవారం జనజాతరగా సాగింది. నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి పార్టీ శ్రేణులు అభిమానులు స్వచ్ఛందంగా తరలి వచ్చారు. గూడూరు బైపాస్ నుంచి ట్రాఫిక్‌ను నారాయణ ఇంజినీరింగ్ కళాశాల మీదుగా పోలీసులు మరలించారు. నామినేషన్‌కు తరలి వచ్చే వాహనాలు, ప్రజలతో పట్టణంలోని వీధులు కిక్కిరిసిపోయాయి. ఇసుక వేస్తే రాలనంత జనం రావడంతో గూడూరులో మరో దశరా పండుగను తలపించింది. గూడూరు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి మేరిగ మురళీధర్ ఆయన నివాసం నుంచి నామినేషన్ వేసేందుకు బయలుదేరారు. మధ్యలో ఆయా మండలాలకు చెందిన పార్టీ నేతలు కలిసి సత్కరించి అభినందనలు తెలిపారు. దారి పొడవునా పూలు చల్లుతూ, బాణసంచా పేల్చుతూ పార్టీ జెండాలు చేతపట్టి కార్యకర్తలు ముందు నడుస్తుండగా ర్యాలీగా అభ్యర్థి వాహనం జనసందోహం మధ్య రెండు గంటల పాటు రాజరాజేశ్వరి గుడి నుంచి టవర్ క్లాక్ వద్దకు చేరుకుని అక్కడి నుంచి సబ్ కలెక్టర్ కార్యాలయానికి చేరుకుంది.

### మత పెద్దల ఆశీర్వచనాలు ..

వైఎస్సార్‌సీపీ గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేసేందుకు బయలుదేరిన మేరిగ మురళీధర్‌ను ఆయన నివాసంలోనే కలుసుకున్న క్రైస్తవ మతపెద్దలు ముందుగా ప్రార్థనలు చేసి ఆశీర్వదించారు. అనంతరం రాజరాజేశ్వరి ఆలయంలో పురోహితులు అమ్మవారికి పూజలు చేసి ఆశీర్వదించారు. అలాగే మసీదు వద్ద ముస్లిం మత పెద్దలు మేరిగ మురళీధర్‌ను మసీద్‌లోకి తీసుకెళ్లి దువ్వా చదివి ఆశీర్వదించారు.

### రెండు సెట్ల నామినేషన్లు దాఖలు..

సబ్‌కలెక్టర్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ కిరణకుమార్‌కు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ రెండు సెట్ల నామినేషన్లను అందజేశారు. ఇందులో ఒక నామినేషన్‌ను సహచర ఎమ్మెల్సీ బల్లి కల్యాణచక్రవర్తి, వాయిగుండ్ల నాగరాజుతో కలిసి ఒక సెట్‌ను అందజేయగా, మరో సెట్‌ను సీఈసీ సభ్యుడు ఎల్లసిరి గోపాల్‌రెడ్డి, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్ పర్సన్ దేవసేనమ్మ, చిల్లకూరు మండల వైస్ ఎంపీపీ వేమారెడ్డి కుమారస్వామిరెడ్డితో కలిసి అందజేశారు. పరిశీలకులు ఎంఆర్‌సీ రెడ్డి, జెడ్పీటీసీ ఊటుకూరు యామిని, సీనియర్ నేతలు చేవూరు విజయమోహన్‌రెడ్డి, యద్దల నరేంద్రరెడ్డి, కోడూరు కల్పలత, పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డి నల్లపరెడ్డి వినోద్‌కుమార్‌రెడ్డి, పార్టీ కన్వీనర్లు బొమ్మిడి శ్రీనివాసులు, మల్లు విజయకుమార్ రెడ్డి, యద్దల మధుసూదన్‌రెడ్డి, పలగాటి సంపత్‌కుమార్‌రెడ్డి, నేదురుమల్లి ఉదయశేఖరరెడ్డి, సన్నారెడ్డి శ్రీనివాసులరెడ్డి, కొట్టు ఉదయ్‌కుమార్, నాశిన నాగులు, ఎంపీపీ గురవయ్య, మహేంద్రరెడ్డి, కొండూరు సునీల్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఒక అవకాశం ఇవ్వండి.. సేవకుడిగా ఉంటా!

వైఎస్సార్‌సీపీలో గెలిచి డబ్బు సంపాదనే ధ్యేయంగా పక్క పార్టీలకు వెళ్లిన నమ్మక ద్రోహులకు, పార్టీ ఆవిర్భావం నుంచి నమ్మకంగా ఉన్న వారికి జరుగుతున్న యుద్ధమే ఈ ఎన్నికలు అని దీనిని గుర్తించి ఒక్క అవకాశం ఇస్తే సేవకుడిలా ఉంటానని మేరిగ మురళీధర్ అన్నారు. నామినేషన్ వేసిన అనంతరం మంగళవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. నేడు రెండు పార్టీల నుంచి పోటీ చేస్తున్న వారికి గుర్తింపు ఇచ్చి ప్రజాప్రతినిధులుగా చేసిన వైఎస్సార్‌సీపీని విడచి వెళ్లిన వారు మరోసారి గెలిపించాలని వస్తున్నారని అలాంటి నమ్మకద్రోహులకు అవకాశం ఇవ్వకుండా నమ్మకంగా ఉన్న తనకు ఒక్క అవకాశం ఇస్తే సేవకుడిగా పని చేస్తానని అన్నారు. మూడవ సారి కూడా వైఎస్సార్‌సీపీకి మద్దతు ఇచ్చి ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, తిరుపతి ఎంపీ అభ్యర్థిగా మద్దిల గురుమూర్తిని గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యే బల్లి కల్యాణచక్రవర్తి మాట్లాడుతూ గూడూరు వైఎస్సార్‌సీపీకి అడ్డాగా ఉందని దీనిని మరోసారి ప్రజలు నిరూపించేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు.







మేరిగకు ఆశీర్వచనాలు అందిస్తున్న పురోహితుడు, క్రైస్తవులు, ముస్లిం పెద్దలు

## క్లుప్తంగా

### టాపర్‌కు సన్మానం



పవన్‌కుమార్‌ను సన్మానిస్తున్న ఎంఈఓ మస్తానయ్య

కోట: కోట బీసీ గురుకుల పాఠశాల విద్యార్థి తుళ్లూరు పవన్‌కుమార్ పది ఫలితాల్లో 593 మార్కులు సాధించాడు. మండలంలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని మంగళవారం పాఠశాలలో ఎంఈఓ–2 మస్తానయ్య, ప్రిన్సిపల్ నారాయణ రావు ఘనంగా సన్మానించారు. ప్రిన్సిపల్‌తో పాటు ఉపాధ్యాయులు అందించిన ప్రోత్సాహంతోనే ఉత్తమ ఫలితాలు సాధించగలిగానని పవన్‌కుమార్ తెలిపారు. వంజివాక జెడ్పీ హైస్కూల్ విద్యార్థిని మన్విత పది ఫలితాల్లో 571 మార్కులు సాధించిన క్రమంలో హెచ్‌ఎం నాగయ్య, ఉపాధ్యాయులు సన్మానించారు.

### చింతామోహన్ ప్రచారం



ఓటర్లను అభ్యర్థిస్తున్న చింతామోహన్

సైదాపురం: సార్వత్రిక ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటెయ్యాలని మాజీ ఎంపీ డాక్టర్ చింతామోహన్ కోరారు. సైదాపురంలో మంగళవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు అందించి హస్తం గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు.

### ఉపాధి లక్ష్యాలను పూర్తి చేయాలి

దక్కిలి: ఉపాధి హామీ పనుల్లో నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తిచేయాలని డ్వామా పీడీ శ్రీనివాసప్రసాద్ తెలిపారు. చాపలపల్లిలో ఉపాధి పథకం కింద జరుగుతున్న ఫారం పాండ్స్ పనులను మంగళవారం ఆయన పరిశీలించారు. పీడీ మాట్లాడుతూ మండలంలో జాబ్‌కార్డు కలిగిన ప్రతిఒక్కరికీ 100 రోజులు పనిదినాలు కల్పించేలా సిబ్బంది చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతిరోజూ మండలంలె 3 వేల మంది కూలీలు తగ్గకుండా పనిచేయాలని ఆదేశించారు. అనంతరం కూలీల హాజరు పరిశీలించారు. ఏపీఓ లక్ష్మీనారాయణ, ఈసీ దామోదరరాజు, టెక్నికల్ అసిస్టెంట్‌లు గిరి, షఫీ, సరిత పాల్గొన్నారు.

### వైఎస్సార్‌సీపీ విజయానికి కృషి



పార్టీ నేతలతో సమావేశం

దొరవారిసత్రం: జగనన్న పాలనలో ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్ర స్థాయిలో విస్తృతంగా ప్రచారం చేసి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపునకు నాయకులు, కార్యకర్తలు కృషిచేయాలని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి, సూళ్లూరుపేట చెంగాళ్లమ్మ ట్రస్ట్ బోర్డు చైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి తెలిపారు. మంగళవారం సాయంత్ర మైలాంగం గ్రామంలోని ఆయన నివాసం వద్ద మండల పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించారు. మండల కన్వీనర్ శ్రీనివాసులరెడ్డి, వైస్ ఎంపీపీ గోపాల్‌రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నేతలు పాల్గొన్నారు.

### రిటైర్డ్ టీచర్‌కు నివాళి

నాయుడుపేటటౌన్: పట్టణంలోని బేరిపేటకు చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయురాలు కె.సౌభాగ్యమ్మ మృతిపట్ల ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య మంగళవారం ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. వారి నివాసానికి వెళ్లి ఆమె పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు. కుటుంబసభ్యులను పరామర్శించారు.

### గజవాహనంపై లక్ష్మీనరసింహుడు



రాపూరు: పెంచలకోనలో జరుగుతున్న వసంతోత్సవాల్లో భాగంగా మంగళవారం రాత్రి పెనుశిలలక్ష్మీ నరసింహస్వామి ఉభయ నాంచారులతో కలిసి గజవాహనపై విహరిస్తూ భక్తులను కటాక్షించారు. వసంతోత్సవాలు పూర్తి అయినట్లు అధికారులు తెలిపారు.

### నాలుగు వాహనాల పట్టివేత

సైదాపురం: ఎటువంటి అనుమతి లేకుండా అక్రమంగా తవ్వకాలు చేసి రవాణా చేస్తున్న ఒక ఇటాచి, మూడు లారీలను జిల్లా విజిలెన్స్ మైనింగ్ అధికారి బాలాజీనాయక్ పట్టుకుని వాహనాలను సీజ్ చేశారు. పట్టుకున్న వాహనాలను సైదాపురం పోలీసులకు అప్పగించారు.

### కంటి తుడుపు చర్యలపై ఫిర్యాదు

పెళ్లకూరు: తాళ్వాయిపాడు గ్రామం స్వర్ణముఖినది సమీపంలో ఉన్న ప్రభుత్వ సీలింగ్ భూముల ఆక్రమణ విషయంలో స్థానిక రెవెన్యూ అధికారుల కంటి తుడుపు చర్యలపై మంగళవారం గ్రామస్తులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. గ్రామంలోని సర్వే నంబర్ 74లో రూ1.5కోట్ల విలువ చేసే 19సెంట్ల సీలింగ్ భూమిని నాయుడుపేటకు చెందిన ఓ టీడీపీ నేత కబ్జా చేసి తన వెంచర్‌కు రోడ్డు వేసుకుని ప్రహరీగోడ నిర్మించుకున్నాడు. భూమి ఆక్రమణపై గతంలో గ్రామస్తులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. కలెక్టర్ ఆదేశాలను అమలు చేయాల్సిన రెవెన్యూ అధికారులు కంటి తుడుపు చర్యలతో కాలయాపన చేస్తుండడంపై స్థానికులు గ్రామస్తులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఇప్పటికైనా సీలింగ్ భూముల్లో ప్రహరీగోడను తొలగించేలా చర్యలు తీసుకోవాలని, లేదంటే గ్రామస్తులు రెవెన్యూ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

# పదేళ్లు 'కురుగొండ్ల' ఏమి చేశారు?



కదగుంటలో ఓటర్లను అభ్యర్థిస్తున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

- టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కురుగొండ్లపై నేదురుమల్లి ఫైర్
- బాలాయపల్లిలో నేదురుమల్లికి బ్రహ్మరథం పట్టిన గ్రామస్తులు



నేదురుమల్లికి గజమాలతో స్వాగతం

బాలాయపల్లి(సైదాపురం): వెంకటగిరి నియోజకవర్గం 15 ఏళ్లుగా అభివృద్ధిలో వెనుకంజలో ఉండిపోయిందని, పదేళ్లుగా వెంకటగిరి ఎమ్మెల్యేగా ఉన్న కురుగొండ్ల రామకృష్ణ నియోజకవర్గానికి చెప్పుకోదగిన ఒక్క శాశ్వత అభివృద్ధి పని అయినా చేశారని వెంకటగిరి నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి ప్రశ్నించారు. బాలాయపల్లి మండలంలోని అక్కసముద్రం, వెంగమాంబపురం, బాలాయపల్లి, సుబ్రమణ్యం, కడగుంట, పచ్చురుచేను, యాచవరం, మన్నూరుమిట్ట, అంబలపూడి, వెంకటరెడ్డిపల్లి, నిండలి, వాక్యాం గ్రామాల్లో మంగళవారం ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ గ్రామస్తులు నేదురుమల్లికి ఘనస్వాగతం పలికి తన అభిమానాన్ని చాటుకున్నారు. కడకుంట గ్రామంలో వైఎస్సార్‌సీపీ నేత గంగాదేవి సురేష్ ఆధ్వర్యంలో భారీ గజమాలను క్రేన్ సాయంతో నేదురుమల్లికి ఘనస్వాగతం పలికారు. నేదురుమల్లి మాట్లాడుతూ టీడీపీ ప్రజలను మోసం చేయడమే ధ్యేయంగా పెట్టుకుందన్నారు. ఎన్నికల ముందు చంద్రబాబు ఇచ్చిన ఒక్క హామీ నెరవేర్చిన దాఖలాలు లేవని, ప్రజలకు ఇచ్చిన హామీలను మరచిపోవడం చంద్రబాబు నైజమని వ్యక్తం చేశారు. ఈసారికి ఒక్క అవకాశం ఇవ్వండి అంటూ ప్రజల ముందుకు వస్తున్న కురుగొండ్ల రామకృష్ణ పదేళ్లగా ప్రజలకు ఏమీ మంచి పనిచేశారో చెప్పాలన్నారు. మట్టి తవ్వకాలు సాగించుకోవడం ధనం కూడబెట్టుకునే పనిలో నిమగ్నమయ్యారని ఇది గమనించే ప్రజలు గత ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పారన్నారు. సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన అందించారని ఈ మేరకు ప్రజలకు మంచికే పట్టం కట్టాలని సూచించారన్నారు. ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, ఎంపీ అభ్యర్థిగా డాక్టర్ ఎం గురుమూర్తిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో ఎంపీపీ గూడూరు భాస్కర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు వెందోటి కార్తీక్‌రెడ్డి, నేత కలిమిలి రాంప్రసాద్‌రెడ్డి, బీసీ నేత డాక్టర్ మస్తాన్‌యాదవ్, వెందోటి మధుసూదన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి దేవికాచౌదరి, సర్పంచ్‌లు వెంకటసుబ్బయ్య, అంకయ్య, చంపిడి గాయత్రి, నేతలు గంగాదేవి సురేష్, సర్వేపల్లి సురేష్, కాటూరు రామతులసి, నీలకంఠం, గురు స్వామినాయుడు, కోదండరాంబాబు, చిల్లకూరు సురేంద్రరెడ్డి, గురుస్వామి, ప్రసాద్‌రెడ్డి, మల్లెల వెంకటేశ్వర్లు పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

### ఐదు నామినేషన్లు దాఖలు

గూడూరురూరల్: సబ్‌కలెక్టర్ కార్యాలయంలో జరిగిన నామినేషన్ ప్రక్రియలో భాగంగా మంగళవారం ఐదు నామినేషన్‌లు దాఖాలు కాగా ఆరు సెట్లు ధ్రువపత్రాలను అందించినట్లు రిటర్నింగ్ అధికారి కిరణ్‌కుమార్ తెలిపారు. ఇందులో వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా మేరిగ మురళీధర్ రెండు సెట్లు దాఖలు చేయగా, బహుజన సమాజ్ పార్టీ తరపున అన్నెం మల్లికార్జున్, ఇండియన్ బిలీవర్స్ పార్టీ తరపున కార్ల రమేష్‌బాబు, జైభారత్ నేషనల్ పార్టీ తరపున గొర్రిపాటి వెంకటేశ్వర్లు, స్వతంత్ర అభ్యర్థిగా తాటిపర్తి బాబు నామినేషన్‌లు దాఖలు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

### సూళ్లూరుపేటలో రెండు..

సూళ్లూరుపేట రూరల్: సూళ్లూరుపేట అసెంబ్లీ నియోజకవర్గానికి రెండు నామినేషన్లు మంగళవారం దాఖలయ్యాయని ఆర్వో చంద్రముని తెలిపారు. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా కన్నంబాకం హరికృష్ణ, ఇండిపెండెంట్ అభ్యర్థిగా నెలవల జగదీష్ నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అందజేశారు.

### వేధింపులతో వలంటీర్ల రాజీనామా

చిల్లకూరు: టీడీపీ, జనసేన మాటల వేధింపులతో ముగ్గురు వలంటీర్లు రాజీనామా చేశారు. మండలంలోని ఓడూరు సచివాలయం పరిధిలో పనిచేసే ముగ్గురు వలంటీర్లు మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ భానుమూర్తికి తమ రాజీనామా పత్రాలను అందజేశారు. వారు మాట్లాడుతూ టీడీపీ, జనసేన మాపై చిమ్ముతున్న విషపు మాటలతో మనస్తాపం చెంది రాజీనామాలు చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి మద్దతుగా ప్రచారం చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.

### గాయపడ్డ కార్మికుడి మృతి

చిల్లకూరు: మండలంలోని పవర్ ఫ్యాక్టరీలో పని చేస్తూ గాయపడ్డ కార్మికుడు చెన్నై ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. పవర్ ఫ్యాక్టరీలో బ్రాయిలర్ వద్ద పనిచేసే చత్తీస్‌గఢ్‌కు చెందిన శివకుమార్( 54) ఈ నెల 17న ప్రమాదవశాత్తు వేడి నీరు పడి గాయపడ్డాడు. చెన్నైలోని అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందినట్లు పేర్కొన్నారు.

# జగనన్నను సీఎం చేసుకుంటేనే వెలుగులు



ఆర్య వైశ్యుల సమావేశంలో సంజీవయ్య, ద్వారకనాథ్

–కిలివేటి సంజీవయ్య

నాయుడుపేటటౌన్: ప్రజాసంక్షేమం కోసం నిరంతరం పరితపిస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని తిరిగి సీఎం చేసుకుంటేనే అన్ని వర్గాల జీవితాల్లో వెలుగులు నింపుతారని వైఎస్సార్‌సీపీ సూళ్లూరుపేట ఎమ్మెల్యే అభ్యర్థి కిలివేటి సంజీవయ్య అన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం నియోజవర్గ పరిధిలోని పార్టీశ్రేణులు, ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ 25వ తేదీ తన నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. అలాగే ఆరోజు నుంచి నిర్వహించే జగనన్న కోసం మేమంతా సిద్ధం కార్యక్రమాలను సైతం దిగ్విజయం చేసేందుకు ప్రతిఒక్కరూ సైనికుల్లా మారి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎన్‌డీసీసీబీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి కట్టా సుధాకర్‌రెడ్డి, ఎంపీపీలు ధనలక్ష్మి, అనిల్ రెడ్డి, దువ్వూరు గోపాల్‌రెడ్డి, సూళ్లూరుపేట మున్సిపల్ చైర్మన్ దబ్బల శ్రీమంత్‌రెడ్డి, కట్టా భవానీశంకర్ రెడ్డి, కలికి మాధవరెడ్డి, ఒట్టురు కిషోర్‌యాదవ్, పాదర్తి హరినాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

### ఆర్యవైశ్యుల సంక్షేమానికి పెద్ద పీట..

ఆర్యవైశ్యుల సంక్షేమానికి వైఎస్సార్‌సీపీ పెద్ద పీట వేసిందని కిలివేటి సంజీవయ్యతో పాటు ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు ముక్కాల ద్వారకనాథ్ పేర్కొన్నారు. స్థానిక కేఆర్‌ఆర్ యువసేన కార్యాలయంలో సోమవారం రాత్రి ఆర్యవైశ్యుల ఆత్మీయ సమావేశం జరిగింది. వారు మాట్లాడుతూ సీఎం జగనన్న ఆర్యవైశ్యులకు సముచిత స్థానం ఇచ్చారన్నారు. ప్రజలతో మంచి సంబంధాలు కలిగిన ఆర్యవైశ్యులు జగనన్నకు తోడుగా నిలవాలన్నారు. కిలివేటి సంజీవయ్య, మద్దిల గురుమూర్తిలను విజయానికి కృషిచేయాలని కోరారు. కామిరెడ్డి రాజారెడ్డి, ఆర్యవైశ్య సంఘ జిల్లా రూరల్ అధ్యక్షుడు కనమర్లపూడి సుబ్రమణి, మున్సిపల్ వైస్‌చైర్మన్ వెంకట కృష్ణారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ చదలవాడకుమార్, పాపాడి చంద్రారెడ్డి, దారరవి పాల్గొన్నారు.

# విద్యా కుసుమాలకు సత్కారం



విద్యార్థినులను సత్కరిస్తున్న టీచర్లు



పెళ్లకూరు: విద్యార్థులను అభినందిస్తున్న ఎంఈఓ

ఓజిలి: చిలమానుచేనే గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివి పది పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి మండల టాపర్లుగా నిలిచిన జి.వైష్ణవి(551), ఏ.మృదుల (541)లను మంగళవారం పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. శాలువలు కప్పి షీల్డ్ అందజేశారు. పాఠశాల హెచ్‌ఎం పి.అనుసూయ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పెళ్లకూరులో..

పెళ్లకూరు: తాళ్వాయిపాడు జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పది ఫలితాల్లో మండలంలో ప్రథమ, ద్వితీయ స్థానంలో నిలిచిన ఎల్ సువర్ణ (579), శివచైతన్య తేజ (573), అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ఎంఈఓ శంకరయ్య, హెచ్‌ఎం.దొరస్వామి, ఉపాధ్యాయులు సత్కరించారు. వారికి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.

వెలికల్లులో నేదురుమల్లి రాజ్యలక్ష్మి ప్రచారం



నాయుడుపేటలో ఓటర్లను అభ్యర్థిస్తున్న కిలివేటి దివిజ



వెంకటగిరిలో నేతల ప్రచారం



# ముమ్మరంగా వైఎస్సార్‌సీపీ ప్రచారం

దక్కిలి: నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని మాజీ మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మి వెలికల్లు గ్రామంలో ప్రచారం నిర్వహించారు. నూతనంగా నిర్మించిన మాతమ్మగుడి, రామాలయం వద్ద పూజలు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తన కుమారుడు, వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రామ్‌కుమార్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించి మళ్లీ సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డిని చేసుకోవాలని ఆమె ఓటర్లను అభ్యర్థించారు. కలిమిలి రామ్‌ప్రసాద్‌రెడ్డి, ఎంపీపీ జి.రాజశేఖర్, మండల కన్వీనర్ పి.జగన్‌మోహన్‌రెడ్డి, జేసీఎస్ మండల ఇన్‌చార్జి సీహెచ్ శ్రీనివాసులురెడ్డి, కే మధురెడ్డి, నాగభూషణంరెడ్డి, ఎం.వెంకటయ్య, టి.రవీంద్రారెడ్డి, మురళి, శ్రీధర్, జీవన్, సుబ్రమణ్యంరెడ్డి, వెంకటరెడ్డి, పి. రమణయ్య పాల్గొన్నారు.

వెంకటగిరిలో..

వెంకటగిరిరూరల్: పట్టణంలోని 5వ వార్డులో మంగళవారం వైఎస్సార్‌సీపీ నేతలు ప్రచారం నిర్వహించారు. మే 13న నిర్వహించనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, ఎం గురుమూర్తిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. నేతలు తలపల మల్లికార్జున్, కృష్ణయ్య, చిరుగుపాటి పవన్, పోల్‌రెడ్డి, వెంకటేష్, చంద్రారెడ్డి, ప్రకాష్ పాల్గొన్నారు.

నాయుడుపేటలో కిలివేటి కుమార్తె..

నాయుడుపేటటౌన్: కిలివేటి సంజీవయ్యను గెలిపించాలని అయన కుమార్తె దివిజ కోరారు. వైఎస్సార్‌సీపీ నేతలతో కిలివేటి దివిజ కలసి మంగళవారం సాయంత్రం పట్టణంలో ముమ్మరంగా ప్రచారం చేశారు. దుకాణదారులు, ప్రజలను కలిసి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలంటూ అభ్యర్థించారు. తన తండ్రి సంజీవయ్యతో పాటు, తిరుపతి ఎంపీ అభ్యర్థి మద్దిల గురుమూర్తిలను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరుతూ కరపత్రాలను పంపిణీ చేశారు. నేతలు కలికి మాధవరెడ్డి, పగడాల శివప్రదీప్, పోట్లాపూడి రాజేష్, ముత్యాలరెడ్డి, ఈదా రత్నశ్రీ, షేక్ రహమతూల్లా, కింగ్స్‌వేజీలాని పాల్గొన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక పట్టణంలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని ప్రచారం చేశారు. బైనా మల్లికార్జునరెడ్డి, కటకం జయరామయ్య, బాలకృష్ణారెడ్డి, పేట చంద్రారెడ్డి, నార్నేపాటి శివప్రసాద్ శర్మ రహమతూల్లా, మెస్ భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.



నాయుడుపేటలో నేతల ప్రచారం

దక్కిలిలో..

దక్కిలి: పలుగోడులో మంగళవారం వైఎస్సార్‌సీపీ నేతలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, తిరుపతి ఎంపీ అభ్యర్థి గురుమూర్తిలను ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపంచాలని కోరారు. నేత కలిమిలి రామ్‌ప్రసాద్ రెడ్డి, ఎంపీపీ జి.రాజశేఖర్, మల్లికార్జునరెడ్డి, బి.కృష్ణ, వి.మల్లి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.